RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:29 SUNDAY ,MAY 31,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :29 ఆదివారం, మే 31, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం:

# సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో - మిగతా2లో

## బాల్క సుమన్ పై పీడీ యాక్ట్ పెట్టాలి:

# ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సింగరేణి పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపింది. ఈ పరిణామం పై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన చేసిన వ్యాఖ్యలే కారణమని, దీని వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుట్ర దాగి ఉందని వెంకట్ ఆరోపించారు. "మీకు కోపం ఉంటే మా పై దాడి చేయండి, కానీ సామాన్య పేద ప్రజలు ప్రయాణించే రైళ్ల పై మీకెందుకు అంత అక్కసు? మీకు ఓట్లేయలేదనే కక్షతోనే పేదల పై ఇలాంటి - మిగతా2లో

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని - మిగతా2లో



## అమెరికా డిమాండ్లు నెరవేరాల్సిందే..

### ఇరాన్‌తో ఒప్పందం పై సంతకం చేయని ట్రంప్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇరాన్‌తో ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా తుది ఆమోదం తెలపలేదు. ఇరాన్‌తో ఘర్షణ ముగించే ఒప్పందంపై ఆయన ఇంకా సంతకం చేయలేదు. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అమెరికా నిర్దేశించిన కీలక షరతులకు అనుగుణంగా ఉండాల్సిందేనని ట్రంప్ స్పష్టం చేసినట్లు వైట్ హౌస్ వర్గాలు వెల్లడించాయి. - మిగతా2లో



## గోదావరిఖనిలో పర్యటించిన బండారు దత్తాత్రేయ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించిన సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన ఉదంతం పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే ఒక స్పష్టమైన నివేదికను ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా - మిగతా2లో



## సింగరేణి పై వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్




- సింగరేణి పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కేసు నమోదు చేసిన పోలీసులు

2

## జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారైంది. జూన్ 3వ తేదీ సాయంత్రం 5:15 గంటలకు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. వాస్తు నిపుణులు గురూజీ ఆరాధ్య స్వయంగా ఈ ముహూర్తాన్ని నిర్ణయించినట్లు - మిగతా2లో



## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజక వర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం పై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ - మిగతా2లో



## అధికారంలోకి రాగానే 111 జీవో ఎత్తి వేస్తాం

# టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమ పార్టీ అధికారంలోకి రాగానే 111 జీవో ఎత్తివేస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత చెప్పారు. ఈ జీవో కారణంగా బాధ పడుతున్న వారందరికీ ఉపశమనం కలిగిస్తామన్నారు. టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం - మిగతా2లో



## రైతు ముసుగులో కేసీఆర్ రాజకీయం: సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్తే, తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం, హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బాల్క సుమన్ పై పీడీ యాక్ట్ పెట్టాలి: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

-మొదటిపేజీ తరువాయి

కుట్రలు చేస్తున్నారా?" అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపినట్లు గుర్తుచేశారు. కేసీఆర్ ఒక్కొక్కరికి ఒక్కో వివాదాస్పద బాధ్యత అప్పగించారని.. సుమన్‌కు రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చారని వెంకట్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించేందుకు బీఆర్ఎస్ యత్నిస్తోందని, సుమన్ లాంటి వ్యక్తుల పై పీడీ యాక్ట్ పెట్టాలని డిమాండ్ చేశారు.

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

-మొదటిపేజీ తరువాయి

మోదీ పై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు. సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్ట పరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ,ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు. భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

## గాదె వెంకటరెడ్డి మృతి పై రేవంత్ సంతాపం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాదె వెంకటరెడ్డి రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు, సహనశీలిగా పేరుగాంచారని, ఆయన హయాంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభకు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఆయన, మంత్రిగా వివిధ శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని సీఎం పేర్కొన్నారు. 1940 జులై 10న ప్రకాశం జిల్లా పావులూరులో జన్మించిన గాదె వెంకటరెడ్డి న్యాయశాస్త్రం అభ్యసించారు. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి తన 27వ ఏటనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత 1991 (ఉప ఎన్నిక), 1994లో పర్చూరు నుండి, అలాగే 2004, 2009లలో బాపట్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో అగ్ర నేతలైన నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్యల మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖతో పాటు పలు కీలక శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా సేవలందించారు. కాంగ్రెస్ తర్వాత ఆయన తెలుగుదేశం పార్టీ, వైసీపీలలో కూడా కొనసాగారు. ఒక విలువలతో కూడిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ముగించి నిష్క్రమించిన గాదె వెంకటరెడ్డి మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికా డిమాండ్లు నెరవేరాల్సిందే..

## ఇరాన్‌తో ఒప్పందం పై సంతకం చేయని ట్రంప్..

-మొదటిపేజీ తరువాయి

దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పట్లో ముగిసేలా కనబడడం లేదు. ఇరాన్‌తో ఒప్పందంపై చర్చించేందుకు, తుది నిర్ణయం తీసుకునేందుకు ట్రంప్ వైట్‌హౌస్ సిచ్యువేషన్ రూమ్‌లో తన సలహాదారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. అయినప్పటికీ ఆ ఒప్పందంపై ట్రంప్ ఇప్పటివరకు అధికారికంగా సంతకం చేయడం గానీ, తుది ఆమోదం ప్రకటించడం గానీ జరగలేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా, ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదించిన కొన్ని నిబంధనలపై ఇరాన్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ముఖ్యంగా యురేనియం నిల్వలను పూర్తిగా వదులుకోవాలనే అమెరికా డిమాండ్‌కు ఇరాన్ పూర్తిగా అంగీకరించలేదని సమాచారం. ఈ నేపథ్యంలో ట్రంప్ ఈ డీల్‌పై పూర్తి సంతృప్తిగా లేరట. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అది అమెరికాకు మేలు చేసిదిగా ఉండాలని, అధ్యక్షుడు ట్రంప్‌ను సంతృప్తిపరచాలని, అప్పుడే ఆయన తుది ఆమోదం తెలుపుతారని వైట్‌హౌస్ అధికారి తెలిపారు.

# గోదావరిఖనిలో పర్యటించిన బండారు దత్తాత్రేయ

-మొదటిపేజీ తరువాయి

దాదాపు లక్ష కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు గానీ, ప్రజలకు గానీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని దత్తాత్రేయ విమర్శించారు. ఇంత పెద్ద ప్రాజెక్టు నిరుపయోగంగా మారినప్పటికీ, దానికి అవసరమైన అత్యవసర మరమ్మతులు చేపట్టడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి సరైన చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టాన్ని దత్తాత్రేయ వివరించారు. కాళేశ్వరం నీటిపై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల రైతులు ప్రస్తుతం సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం బొట్టు నీరు కూడా లేకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కాలయాపన చేయకుండా తక్షణమే స్పందించి, కాళేశ్వరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిపుణుల సూచనల మేరకు పనులను వేగవంతం చేసి, ఉత్తర తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించే బాధ్యతను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్వీకరించాలని బండారు దత్తాత్రేయ హితవు పలికారు.

# జూన్ 3న సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం...

-మొదటిపేజీ తరువాయి

శివకుమార్ నివాసం వద్ద మీడియాతో మాట్లాడిన గురూజీ ఆరాధ్య, జూన్ 3 బుధవారం రోజు వృశ్చిక లగ్నంలో ప్రమాణ స్వీకారానికి శుభప్రదంగా ఉంటుందని తెలిపారు. వాస్తవానికి జూన్ 5వ తేదీని పరిశీలించినా, ఆ రోజు ఓ ముఖ్యమైన వ్యక్తి అందుబాటులో ఉండరన్న కారణంతో జూన్ 3ని ఖరారు చేసినట్లు ఆయన వివరించారు. శివకుమార్ జాతకానికి సంబంధించిన జ్యోతిష్యపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ బెంగళూరులోని అజ్జయ్య మఠాన్ని సందర్శించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కలిసిన అనంతరం ఆయన స్వామీజీతో భేటీ అయినట్లు సమాచారం. మరోవైపు, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా డీకే శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిద్ధరామయ్య సీఎల్పీ నేతగా (తదుపరి సీఎంగా) డీకేఎస్ పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు.

## సింగరేణి పై వ్యాఖ్యలు.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టయ్యారు. సింగరేణిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లుగా ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈరోజు అతనిని అదుపులోకి తీసుకుని, కోర్టుకు తరలించారు. ఇటీవల పార్టీ కార్యక్రమంలో మాట్లాడిన మాటలు వివాదాస్పదమయ్యాయి. దీంతో బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని, ఆయన లాంటి వ్యక్తులు సమాజంలో ఉండకూడదని కాంగ్రెస్ నాయకులు డీజీపీకి లేఖ ఇచ్చారు.

**బాల్క సుమన్ ఏమన్నారు?**

బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరసనలు తెలిపేందుకు రైతులు, కార్మికులు రావడం లేదని వ్యాఖ్యానించారు. కాబట్టి బీఆర్ఎస్ నాయకులే మిలిటెంట్ తరహా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే రోడ్లపై గొడవలు చేయాలని, సింగరేణి కార్యాలయాన్ని, ఆస్తులను ధ్వంసం చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఆయన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని పలువురు మండిపడ్డారు. సింగరేణి జీఎం కార్యాలయం, సింగరేణి భవన్ తగులబెట్టాలని బాల్క సుమన్ పిలుపునిచ్చారని, ఇది సరికాదని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది.

# నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు

-మొదటిపేజీ తరువాయి

రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

# అధికారంలోకి రాగానే 111 జీవో ఎత్తివేస్తాం

-మొదటిపేజీ తరువాయి

అనంతరం పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ లక్ష్యాల కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్యాలను గత 12 ఏళ్లలో సాధించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను పరిరక్షించుకునేందుకే టీఆర్ఎస్ ఏర్పాటు చేశామన్నారు. 111 జీవో పరిధిలోని బాధితులందరికీ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గుడ్ న్యూస్ చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఈ జీవో ను ఎత్తివేస్తామన్నారు. ఇతర పార్టీల మాదిరిగా తాము మోసం చేయమని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ లు ఇక్కడి ప్రజలకు 111 జీవో ఎత్తేస్తామంటూ మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేశాయని విమర్శించారు. 111 జీవో పరిధిలో ఉన్న 120 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. చుట్టు పక్కల భూములు ఎకరాకు వంద కోట్లకు పైగా ధర పలుకుతుంటే 111 జీవో పరిధిలోని ప్రజలు మాత్రం తమ భూములను ఎక్కువ రేటుకు అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం ఒక పావు ఎకరం భూమి అమ్మితే సమస్యలు తీరుతాయని భావించినప్పటికీ ఈ జీవో అడ్డంకిగా ఉందన్నారు. గుంపు మేస్త్రీ తనకు రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కటే తెలుసని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ వ్యాపారాన్ని ఊడగొట్టారని మండిపడ్డారు. చేవెళ్ల, మొయినాబాద్ లో ఎక్కువగా రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉంటారని వారికి మేలు చేసేలా ఈ ప్రభుత్వం ఏమీ చేయటం లేదని మండిపడ్డారు. అందుకే గుంపు మేస్త్రీ పై పోరాటానికి ఈ ప్రాంత ప్రజలంతా ముందుకు రావాలని కోరారు. తెలంగాణ వచ్చాక అన్ని సమస్యలు తీరుతాయని భావిస్తే అలా జరగలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్యాల కోసం రాష్ట్రం సాధించుకున్నామో ఆ లక్ష్యాలతో పాటు తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసమే తాము కొత్త రాజకీయ శక్తిగా పుట్టుకొచ్చామన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆడబిడ్డల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఆడబిడ్డగా, మీ సోదరిగా మీకు ఏం కావాలో నాకు తెలుసు. తప్పకుండా మన పార్టీ ద్వారా మహిళలకు మంచి జరుగుతుందని హామీ ఇస్తున్నా అన్నారు. అదే విధంగా యువత కోసం ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సృజనాత్మక ఆలోచన కలిగిన యువత వ్యాపారం చేసేలా ప్రోత్సహించేందుకు వారికి ఎలాంటి గ్యారంటీ లేకుండా 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. చేవెళ్ల, మొయినాబాద్ నుంచి మైనార్టీలు పెద్ద ఎత్తున చేరటంతో ఈ ప్రాంతంలో పార్టీ మరింత బలపడిందని చెప్పారు. ఇక్కడి గంగా జమున తెహజీబ్ ను చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరముందని కవిత అన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

-జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక
-1వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )

2026-27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలని, 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించి ఉండాలి, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 10న లాటరీ పద్ధతిద్వారా సీట్ల కేటాయింపు నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9014327045, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# వీఓఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి- మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వీఓఏ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వీఓఏలు చేపట్టిన ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు సమ్మె నోటీసులు అందజేస్తూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీఓఏలు పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క వీఓఏలకు శాశ్వత ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, ఎస్ఈఆర్పీ ఉద్యోగులుగా గుర్తింపు, అర్హులైన వారికి పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఆ హామీల అమలులో పురోగతి కనిపించలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీతక్క అసెంబ్లీలో వీఓఏల సమస్యలను ప్రస్తావిస్తూ జీవో 58 సవరణతో పాటు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ వీఓఏల వేతనాలను పెంచారని, ప్రస్తుతం అందుతున్న రూ. 5 వేల గౌరవ వేతనానికి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు. అయినప్పటికీ వీఓఏల ప్రధాన డిమాండ్ శాశ్వత ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనాలేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వీఓఏలు, మహిళా సంఘాల కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి వెంటనే న్యాయం చేయాలని కోరారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికైనా వీఓఏల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి వీఓఏల పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తుందని హెచ్చరించారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి వెన్నంటి నిలుస్తుందని సుంకే రవిశంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కత్తెరపాక కొండయ్య, గుంటి శంకర్, కవ్వంపల్లి రాములు, అక్కనపెల్లి కరుణాకర్, బత్తిని కమలాకర్, మల్లారపు చందు, కోటి మధు, కమలాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి

-వాస్తవ సమాచారాన్నే ఎన్యూమరేటర్లకు అందించాలి
-సర్వేలో ఇచ్చే సమాచారంతో సంక్షేమ పథకాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు
-క్యాంపు కార్యాలయంలో హౌస్ లిస్టింగ్ సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )

జనాభా గణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించి ఎన్యూమరేటర్లకు వాస్తవ సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్ సర్వేలో పాల్గొని ఎన్యూమరేటర్‌కు అవసరమైన వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ సర్వే జనాభా గణన-2027లో అత్యంత కీలకమైన దశ అని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మాణం, గృహ సౌకర్యాలు, తాగునీటి వసతి, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యుత్, వంట ఇంధనం, కమ్యూనికేషన్ సౌకర్యాలు తదితర వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేస్తారని చెప్పారు. సర్వే ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలోసహకరించి సరైన వివరాలను అందించాలని కలెక్టర్ సూచించారు. సర్వేలో అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఈ సమాచారంతో ఏ సంక్షేమ పథకం రద్దు కావడం గానీ, లబ్ధిదారులఅర్హతలు ప్రభావితమవడం గానీ జరగదని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, పర్యవేక్షకులు నిబంధనల ప్రకారం ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను నమోదు చేయాలని, సర్వేను పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపల్లి జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటన

-ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 34,620 మంది మహిళలు అక్షరాస్యత పరీక్షల్లో ఉత్తీర్ణత
-మహిళలపై అఘాయిత్యాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనతో పాటు మహిళా సాధికారత, అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మాక్ పార్లమెంట్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజలతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించడమే ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనమని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు లేకుండా బలవంతంగా తీసుకువచ్చే మార్పులు ఎక్కువ కాలం నిలవవని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మహిళా సంఘాలలో చదువు రాని మహిళలను ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదు చేసి, 5 వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించడం జరిగిందన్నారు. మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాబోయే జూలై నెలలో మిగిలిన 35 వేల మంది మహిళలకు కూడా పరీక్షలు నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పెద్దపల్లి జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీలలో ఎక్కడా బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ పెద్దపల్లి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, స్నేహ కిశోర బాలికల సంఘం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: బీఆర్ఎస్ నాయకుడు మల్లారపు చందు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

చొప్పదండి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ మండల నాయకుడు మల్లారపు చందు విమర్శించారు. అనంతపల్లి గ్రామ ప్రజలకు అత్యంత అవసరమైన అనంతపల్లి- మల్కాపురం రహదారి, అనంతపల్లి- కొండపోచమ్మ రహదారి నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. ఈ రహదారులు లేక ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే గ్రామానికి కనీస బస్సు సౌకర్యాలు కూడా లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేములవాడ నుండి జగిత్యాల వరకు అనంతపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి చూపాలని, గ్రామాభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతపల్లి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని మల్లారపు చందు స్పష్టం చేశారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న సర్పంచ్

-ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు

దమ్మపేట, మే 30, తెలంగాణ పత్రిక

దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధి 11వ వార్డు మార్కెట్ యార్డు ప్రాంతంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం కార్యదర్శి బండి అనంత కుమార్, వార్డు సభ్యురాలు బద్దె వెంకటలీల పర్యటన చేసి ప్రజలకు ఇంకుడు గుంతలు నిర్మాణం, ఉపాధి హామీ కార్డు లబ్ధిదారులకు మరుగుదొడ్ల మంజూరు, నిర్మాణం పూర్తి కానీ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, పెన్షన్ రాని వారితో అప్లికేషన్ పెట్టిస్తూ, పెన్షన్ వచ్చే వారికి లైవ్ ఫోటోలను వాళ్ళ ఇంటి వద్దే తీసుకొంటూ పాలక వర్గ సభ్యులు తిరుగుతూ సత్వర పరిష్కారం అయ్యే సమస్యలను చేయించారు. తదనంతరం అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మట్టి పోయిస్తున్న పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం క్రింద రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ త్రవ్వకాలు చేసే రోడ్ల వివరాలు నమోదు చేసుకున్నారు. కొనసాగుతున్న తొలి దశ జనగణన సర్వేలో పాల్గొని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత రామారావు గ్రామస్తులు చిన్నశెట్టి గోపి, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, బద్దె రాంబాబు, రొయ్యల కుమార్, పిట్టల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## చేయూత పింఛన్లు పెంచి జూన్ 2 నుంచే అమలు చేయాలి: సీపీఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ ప్రభుత్వాన్ని పింఛన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు చేయూత పింఛన్లను జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి పెంచి అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు రెండు లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం వికలాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. జూన్ 2 నుంచే పెరిగిన పింఛన్లను అమలు చేసి, కొత్త పింఛన్ల మంజూరుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో సదరం ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో కొన్ని అవకతవకలు జరిగాయని, అంగవైకల్యం లేకపోయినా అంగవైకల్యం ఉన్నట్లు శాతం నిర్ధారించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి కేసులను ప్రభుత్వం పునఃపరిశీలించి (రీ-వెరిఫికేషన్) అర్హులకు మాత్రమే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై స్పష్టమైన నిర్ణయం తీసుకొని పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరుపై వెంటనే ప్రకటన చేయాలని ఎలిగేటి రాజశేఖర్ డిమాండ్ చేశారు.



## ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసిన ప్రొఫెసర్ సుదర్శన్- అనంతపల్లిలో ఆదర్శ సేవా కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన కన్నం సుదర్శన్ సమాజ సేవలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి హామీ కూలీల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో కొన్ని రోజుల పాటు ఉపాధి హామీ పనుల్లో కూలీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి పనిచేస్తూ వారి కష్టసుఖాలను స్వయంగా అనుభవించారు. సోమవారం నుంచి కళాశాల తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం రోజున తనతో కలిసి పనిచేసిన ఉపాధి హామీ కూలీలందరికీ అనంతపల్లి జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని పానీయాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగాధర కావ్య-లక్ష్మణ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, అల్వాల ధర్మయ్య, గోడిశెల తిరుపతి తదితరులు హాజరయ్యారు.పెద్ద ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా ఉన్నప్పటికీ, సాధారణ కూలీలా అందరితో కలిసిమెలిసి పనిచేసిన సుదర్శన్ నిరాడంబరత గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. అంతేకాకుండా ఉపాధి హామీ కూలీలకు కొన్ని రోజుల పాటు ఉచిత ఆటో రవాణా సౌకర్యం కల్పించడం, గ్రామంలోని విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు.సమాజంలోని ప్రతి వర్గం కష్టాలను అర్థం చేసుకుంటూ, సేవా భావంతో ముందుకు సాగుతున్న సుదర్శన్ కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

-కార్మిక హక్కుల పరిరక్షణకు సీఐటీయూ నిరంతరం పోరాటం: పిట్టల అర్జున్

తెలంగాణ పత్రిక దమ్మపేట మే 30



దమ్మపేట:- కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికుల కష్టానికి తగ్గ ఫలితం దక్కాలని కార్మికులపై జరుగుతున్న వర్గ దోపిడీకి వ్యతిరేకంగా సిఐటియు ఆవిర్భవించిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం సిఐటియు 56వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా స్థానిక హమాలి అడ్డవద్దా హమాలి యూనియన్ మండల కార్యదర్శి రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన నాటినుండి దేశ కార్మిక ఉద్యమానికి వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘనమైన చరిత్ర ఉన్నదని అన్నారు. ఐక్యత పోరాటంతో ఏర్పడిన ఈ సంఘం గ్రామ స్థాయి నుండి పై స్థాయి వరకు కార్మికులను ఐక్యపరిచి పాలకుల మెడలు వంచి అనేక చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం అంటే భవిష్యత్తు పోరాటాలకు దిశ నిర్దేశం చేసే రోజునేని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు హమాలీ యూనియన్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

-వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్

వేములవాడ, మే 30, తెలంగాణ పత్రిక.



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ డిపో కార్యాలయంలో పదవీ విరమణ చేసిన డ్రైవర్ పులి కనుకయ్య గౌడ్ , కండక్టర్ వంకాయల రాములు సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి కనుకయ్య - కనక తార మరియు వంకాయల రాములు -దేవేంద్ర దంపతులకు డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే,సేవకు కాదన్నారు.పదవీ విరమణ అనంతరం జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు.తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు.ప్రయాణికుల కోసం అహర్నిశలు కృషి చేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని అన్నారు.అనంతరం ఆర్టీసీ ఉద్యోగులను సిబ్బంది సమక్షంలో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో వేములవాడ డిపో సిబ్బంది డ్రైవర్ పులి కనుకయ్య, వంకాయల రాములు కుటుంబ సభ్యులు, కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు, నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, డాక్టర్ కరీం, బండ మల్లేశం, గంగుల పర్శురాములు, మ్యాదరి లక్ష్మీరాజం, కంబోజి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం: ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆందోళన





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలో అక్రమ నిర్మాణాలు, రోడ్లు మరియు నాలాల ఆక్రమణలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ, సిరిసిల్ల పట్టణంలో పలువురు బడాబాబులు, రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలు, నాలాల కబ్జాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వాటిపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శి ంచారు. సంజీవయ్యనగర్‌లోని ఇంటి నంబర్ 2-5-120కు సంబంధించిన భవనానికి జి ప్లస్ టూ రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా జి ప్లస్ ఫోర్ భవనం నిర్మించి కమర్షియల్ హాస్పిటల్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆ భవనానికి అవసరమైన సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ సౌకర్యం, ఫైర్ ఎన్‌ఓసీ వంటి అనుమతులు లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు సిరిసిల్లలో అనేక చోట్ల ఉన్నాయని, ప్రజల ఫిర్యాదులను అధికారులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు, నాలాల కబ్జాలు, రోడ్ల ఆక్రమణల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల పన్నుల ద్వారా జీతభత్యాలు పొందుతున్న అధికారులు తమ బాధ్యతలను గుర్తించి వెంటనే అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు సలేంద్రి ఎల్లయ్య, గుజ్జ దేవదాస్, ప్రసాద్, లచ్చన్న, ఆకున సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారు కాంగ్రెస్ నాయకుడు జాగిరి వెంకటేష్ గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ నాయకుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాగిరి వెంకటేష్ గౌడ్ ఖండించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనంతపల్లి గ్రామానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి పనులు చేపట్టలేదని, ఆ విషయాలు గ్రామ ప్రజలకు బాగా తెలుసని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామానికి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. అనంతపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 109 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు జీరో బిల్లు పథకం, కొత్త రేషన్ కార్డులు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రైతు భరోసా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే నల్గొండ--అనంతపల్లి రహదారి అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు కొత్త పింఛన్ల మంజూరుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ఆయనపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తోందని, కెనాల్ ద్వారా నీటి సరఫరా జరిగి ఎక్కడా పంటపొలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలితాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని, రానున్న



ఎన్నికల్లో కూడా చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, డాక్టర్ మేడిపల్లి సత్యం భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని జాగిరి వెంకటేష్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# శ్రీధర్ బాబు కార్యదీక్షతతో దూసుకు వెళ్తున్న ఐటీ రంగం





-సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా రాష్ట్ర ఐట పరిశ్రమల శాఖ మంత్రి,శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

-పాల్గొన్నప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి చింతకుంట విజయరమణ రావు,శనివారం రోజున కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం నుండి 5 సార్లు శాసనసభ్యులుగా 2 సార్లు మంత్రి గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మాత్యులుగా ప్రజలకు మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం వారు చేస్తున్న సేవలు అమోఘం మని అన్నారు. పెద్దపెద్ద ఐటి కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి రప్పిస్తూ ఎంతోమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శ్రీధర్ బాబు కృషిని ఎవరు కాదన లేరన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. దామోదర్ రావు, డిసిసి కార్యదర్శి మోబిన్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, పల్లా సురేష్, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల టౌన్ ఏఎస్పైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 30

పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్పై మహమ్మద్ రహూఫ్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ కి శు



భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ సిఐ కరుణాకర్, ఇన్స్పెక్టర్ సదాకర్, సుప్రియ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లేశం,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
ఆదివారం
మే 31 2026
కరీంనగర్



# సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ రేసులో "అందరివాడు "శెనగాని రాంబాబు గౌడ్ ముందంజ

**-సర్వో"ఉత్తమ్" అన్న మదిలో ఎవరో**
**-బిసి సమీకరణాలు, సీనియార్టీ వైపే అధిష్టానం మొగ్గ?**

సూర్యాపేట, మే 30,తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో మున్సిపల్, సర్పంచ్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పీటీసీ) ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా రంగం సిద్ధం చేస్తున్న వేళ, కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత పదవుల భర్తీ ప్రక్రియ ఊపందుకుంది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా అధిష్టానం జిల్లాల వారీగా నూతన కమిటీల నియామకంపై కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఈ రేసులో బలమైన బీసీ నాయకుడు, పార్టీ నమ్మకస్థుడు" అందరివాడు" శెనగాని రాంబాబు గౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సామాజిక సమీకరణాలు శెనగానీ రాంబాబు గౌడ్‌కే అనుకూలంగా ఉన్నాయి. సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న తర్వాత నాయకుల్లో ఉత్సాహం రెట్టింపయింది. అయితే భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమీకరణాల పరంగా ఈసారి బలమైన బీసీ సామాజిక వర్గానికి పట్టణ అధ్యక్ష పదవి ఇవ్వాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ నాయకుడికి, మున్సిపల్ చైర్మన్ పదవి వైశ్య కులానికి, వైస్ చైర్మన్ పదవి మైనార్టీ నాయకుడికి దక్కిన నేపథ్యంలో పట్టణంలో అత్యంత కీలకమైన, బలమైన వర్గంగా ఉన్న గౌడ సామాజిక వర్గానికి ఈ పదవి కేటాయించడం పార్టీకి రాజకీయంగా ఎంతో లాభసాటిగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గౌడ సామాజిక వర్గంలో మంచి పట్టు కలిగి, అందరినీ కలుపుపోయే గుణమున్న అందరివాడు శెనగాని రాంబాబు గౌడ్ అయితేనే పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయగలరని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలుతోంది. యువతలో మంచి పేరు ఉన్న నాయకుడిగా, వివాదరహితుడుగా మంచి పేరు ఉంది. రాంబాబు గౌడ్ కేవలం సామాజిక సమీకరణాల పరంగానే కాకుండా, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి కాంగ్రెస్ జెండాను మోసిన వీర విధేయుడిగా పేరు తెచ్చుకున్నారు. వ్యాపారవేత్తగా, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందాడు .సూర్యాపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల 4 మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తగా క్లీన్ ఇమేజ్ కలిగి ఉంటూ, ప్రజల్లో నిరంతరం అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయనకు మంచి పట్టుంది. యువత, మేధావుల మద్దతు పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు, ముఖ్యంగా యువత, విద్యార్థులు, మేధావి వర్గం శెనగాని రాంబాబు గౌడ్ వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రతి పక్ష నేతలు సైతం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ లో చేరుతారని పట్టణ ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. ఆయనకు పదవి ఇస్తేనే యువతలో కొత్త జోష్ వస్తుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. రేసులో ఇతరులు ఉన్నా వివాదరహితుడు గా వున్న క్లీన్ ఇమేజ్ రాంబాబు



గౌడ్ ది. పట్టణ అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత అధ్యక్షుడు అంజాద్ అలీ, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, , అబ్దుల్ రహీం, బెంజారపు రమేష్ గౌడ్ లాంటి నేతలు పోటీ పడుతున్నప్పటికీ భవిష్యత్తు ఎన్నికల అవసరాలు, క్యాడర్ బలం, ప్రజాదరణను బేరీజు వేసుకుంటే శెనగాని రాంబాబు గౌడ్ వైపే అధిష్టానం మొగ్గు చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న శెనగాని రాంబాబు గౌడ్ లాంటి సమర్థుడైన బీసీ నాయకుడికి సర్వో "ఉత్తమ్" అన్న చూపు తో పట్టణ కాంగ్రెస్ పగ్గాలు అప్పగిస్తే సూర్యాపేటలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అధిష్టానం కూడా ఇదే దిశగా సానుకూల నిర్ణయం తీసుకుంటుందని సూర్యాపేట ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన





**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు వేగవంతం చేయాలి.**
**-జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 30

అశ్వారావుపేట పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అశ్వారా వుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు, వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యంకొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, ఫిర్యాదులను తెలుసు కున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు .అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా, గృహ నిర్మాణ, రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీవొఏ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

తానూర్:30మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే రామారావ్ పటేల్ రూ,,10 లక్షలతో మంజూరైన వీవోఏ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల కార్యకలాపాల నిర్వహణకు ప్రత్యేక భవనం అవసరమని, అందుకే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో భవన నిర్మాణ పనులను ప్రారంబి ంచినట్లు తెలిపారు. భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చేందుకు ఉపయోగ పడుతుందని తెలియ జేశారు. కార్యక్రమంలో, సర్పంచ్ సుగంధ మాధవరావు, ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్, ఎమ్మార్వో మహేందర్ నాథ్, ఎంపీడీవో శ్రీధర్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వీఓఏల సమ్మె 12వ రోజుకు: బతుకమ్మలతో నిరసన



ఇల్లంతకుంట మే 30 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏల చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 12వ రోజుకు చేరింది. బతుకమ్మలతో బైఠాయించి తమ నిరసన తెలిపారు. కనీస వేతనం రూ. 20 వేలు చెల్లించాలని, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్‌ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష కొనసాగిస్తున్నారు. దీర్ఘకాలిక దీక్షతో పలువురు వీఓఏలు నీరసించి ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమని వారు తేల్చిచెప్పారు. ఉ సందర్భంగా కోశాధికారి మహంకాళి ఉమారాణి మాట్లాడుతూ "నిరుపేద మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడంతో పాటు వాయిదాలు సక్రమంగా చెల్లించేలా ప్రతిరోజూ గ్రూపు సభ్యులతో మాట్లాడుతున్నాం. ఇంత సేవ చేస్తున్న మాకు ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. ప్రజాప్రతినిధులు మా దీక్షను పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి మా దీక్షకు సంఘీభావం ప్రకటించాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గొడుగు బాలలక్ష్మి సంఘం కార్యదర్శి బంగారు అంజలి, కోశాధికారి మహంకాళి ఉమారాణి, వివిధ గ్రామాల వీఓఏలు రాణి, వినోద,దేవేంద్ర, లావణ్య,, స్వప్న రజిత, రాజశ్రీ ,అంజలి, వనిత, జ్యోతి ,వజ్రవ్వ సంధ్య, రేణుక, నిర్మల, ఇందిరా, సంధ్య అరుణ, రాజశ్రీ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన

**-ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 30

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ, ఏఎస్ఐ, ఏఆర్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 42 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి పదవీ విరమణ పొందిన ఎస్సై కసిబోయిన సత్యనారాయణ రాజు,37 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి పదవీ విరమణ పొందిన ఏఎస్సై జంపాల హనుమంతరావు, 41 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి ప్రస్తుతం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ ధారావత్ వెంకటేశ్వర్లు , 36 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి ప్రస్తుతం అశ్వాపురం నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎట్టా శ్రీనివాసరావు లు శనివారం నాడు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ నలుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు, వారి కుటుంబ సభ్యులు కూడా వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లలో పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి.. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు.
ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**-వైద్య సేవలు ఎలా ఉన్నాయి?**

ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు.

**-ఉన్నత విద్యను అభ్యసించాలి**

ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు.. 52 అజెండా అంశాలకు ఆమోదం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 52 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సమావేశంలో ఫంక్షన్ హాళ్లలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని నిషేధించాలని తీర్మానించారు. అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తున్న 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు.పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అవగాహన కల్పించేందుకు 500 సూచిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన రహదారులపై ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో పూలు, నీడనిచ్చే మొక్కలను నాటాలని కౌన్సిల్ తీర్మానించింది. గత పాలకవర్గం ప్రతిపాదించిన జేసీబీ కొనుగోలును రద్దు చేసి, చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నాలుగు ట్రాలీ ఆటోలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాలువల పూడికతీత, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. విలీన గ్రామాల్లో గుంతల రోడ్లను మట్టితో పూడ్చివేసే పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు.సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

-స్నేహ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 30

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో స్నేహ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం,సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలిక బాధ్యత అన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల,వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో వినియోగించాలని తెలిపారు. విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.బాల్య వివాహాలు, లింగ వివక్ష, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు బాలికల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలని అన్నారు.అదే విధంగా అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గమనించాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పామాయిల్ మొక్కల నరికివేతపై ఉద్రిక్తత





-బాధిత రైతుకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు
-మల్లయిగూడెంలో కాంగ్రెస్ నాయకుడ బరితెగింపు...
-మాజీ సర్పంచ్ తోటలో పామాయిల్ మొక్కల నరికివేత

తెలంగాణ పత్రిక దమ్మపేట మే 30

అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. అశ్వారావుపేట మండలం మల్లయిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ తనకున్న 5 ఎకరాల పట్టా భూమిలో పామాయిల్ మొక్కలు నాటగా, అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మొక్కలను దారుణంగా రాత్రికి రాత్రే నరికివేసి విధ్వంసం సృష్టించాడు. రాజకీయ కక్షతోనే కష్టపడి పెంచుకుంటున్న తోటను నాశనం చేయడం పట్ల స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు నాయకులతో కలిసి మల్లయిగూడెం చేరుకుని, నరికివేసిన పామాయిల్ తోటను పరిశీలించారు. బాధితుడు నారం రాజశేఖర్ కు పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకుల తీరుపై వారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రజలు ఓట్లు వేసి రాజకీయంగా గెలిపించింది పనులు చేయడానికి తప్పు, ఇలాంటి విధ్వంసాలు సృష్టించడానికి కాదని ఎవరూ ఇక్కడ శాశ్వతంగా అధికారంలో ఉండరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎన్నడు ఇలాంటి విధ్వంసాలు లేవని ప్రశాంతంగా నియోజకవర్గం ఉండేదని కాంగ్రెస్ గెలిచిన రోజు నుంచి ఎక్కడ చూసినా దాడులకు పాల్పడుతున్నారని.ఈ దౌర్జన్యాలకు దాడులకు పాల్పడుతున్న వారికి భవిష్యత్తులో గట్టి సమాధానం చెప్తామని. వెంటనే పంటను నాశనం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని యడల ధర్నాకు సిద్ధమవుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి జూపల్లి రమణారావు ,మోహన్ రెడ్డి ,సంక ప్రసాద్ ,మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి ,కిషోర్ ,ఈదర రాంబాబు ,చందా కుమార స్వామి దుర్గ రావు ,రాజా రావు ,శివకాంత్ ,అనిల్ ,హేమంత్ ,నరసింహారావు ,సుధాకర్ ,సున్నం కృష్ణ ,సంజయ్ ,వెంకన్న బాబు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్

జగిత్యాల మే 30 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్ ఆదేశించారు. జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా స్థాయి అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు, అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక



కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కలెక్టర్ బి.రాజా గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కలెక్టరేట్ ఏ.వో కిషన్ , డిపివో మదన్ మోహన్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారిణి సుజాత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్,మెప్మా శ్రీనివాస్, ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్,సమగ్ర శిక్ష ప్లానింగ్ కో -ఆర్డినేటర్ సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి







-మహిళ సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందజేత
-ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్: 30మే(తెలంగాణ పత్రిక)

ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ అని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చెప్పారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముధోల్, బాసర మండలాలకు మంజూరైన 117 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి కొండం త భరోసాగా ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివాహం చేసుకున్న ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకు న్నట్లయితే వెంటనే అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా ముధోల్ మహిళ సమైక్య సంఘా లకు రూ.10కోట్ల 27లక్షల 50వేల బ్యాంకు రుణాల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. దీంతోపాటు ఎన్ఆర్ఎల్ఎం కేంద్ర నిధుల ద్వారా గొర్రె పిల్లల పెంపకం, గడ్డి విత్తనాలు, షాప్ కట్టర్ కొనుగోలు కోసం రూ.5 లక్షల 20వేల చెక్కులను అందజేశా రు. మహిళ సంఘాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్, బాసర తహసిల్దార్ లు శ్రీలత,పవన్ చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎంపీడీవో లవ కుమార్, ఏపీఎం గురుచరణ్, ముధోల్ సర్పంచ్ షబానా ఏజాజోద్దిన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, సర్పంచు లు కిష్టయ్య,రావుల శ్రీనివాస్,ఆత్మ స్వరూప్, గంగాధర్, కాంతారా వు,నాయకులు నర్సాగౌడ్, సతీష్ శ్వర్ రావు తాటివార్ రమేష్,సతీష్ రెడ్డి, ఆకుల కిషన్, మోహన్ యాదవ్, సాయినాథ్,మహిళా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్





తానూర్:30మే(తెలంగాణ పత్రిక)

జొన్న రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి క్వింటాల్ కు3699 పొందాలని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు.శనివారం తానూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ డాంగపల్లి గోదాంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన జొన్నలను మధ్యవర్తులు జోక్యం లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలన్నారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనందరావ్ పటేల్, ఎమ్మార్వో మహేందర్ నాథ్ ,ఎంపీడీవో శ్రీధర్, ఎపీఎం సులోచన, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహార పదార్థాల పంపిణీ





- హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సంస్థ ఆధ్వర్యంలో

ఊర్కొండ మే 30 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో శనివారం రోజు హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం పదార్థాల పంపిణీ చేశారు.ఈ స్వచ్ఛంద సంస్థలో చైర్ పర్సన్ శీరాల, చైర్ పర్సన్ ఎగ్జిక్యూషన్ రాహుల్, చైర్ పర్సన్ ప్రాజెక్ట్స్ బాలకృష్ణ, గుడ్ హెల్త్ అండ్ విల్ బీయింగ్ శ్రీకృతి, క్లీన్ వాటర్ అండ్ సైనిటేషన్ వైష్ణవి, జీరో హంగర్ దిలీప్, డీసెంట్ వర్క్ అండ్ ఎకనామిక్ గ్రోత్ శ్రీజశ్రీ గా ఉన్నారు. ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ సహకారంతో సంస్థ మెంబర్ నవదీప్ యొక్క లీడ్ తో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరి ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందేలా తమ కృషి ఉంటుందని వారు అన్నారు.గ్రామంలో మొత్తం 22 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లు, చిన్నపిల్లకు 19 కిట్లు అందజేశారు.అలాగే గ్రామ రైతులకు ఉపయోగపడే 5 స్ప్రే పంప్స్ గ్రామ పంచాయతీకి అందజేశారు. తాము చదువుకుంటూ తామందరూ ఏకమై అందరికీ ఉపయోగపడేలా అందరికీ సహాయం చేయాలని ఒక చిన్న ఆశయంతో ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నామని గత 17 సంవత్సరాలుగా ఈ సంస్థ నడుస్తుందని దీంతో వారికి మానసిక సంతోషం కలుగుతుందని వారు వెల్లడించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని సహాయం చేయాలి అనే ఉద్దేశం రావడమే చాలా గొప్ప విశేషమని. వారు మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ మరింత ముందుకు వెళ్లాలని వారు కోరారు. వారు చేసే సేవలో తమ ఊరును ఎంచుకున్నందుకు చాలా కృతజ్ఞతలు అని తెలియజేశారు. పౌష్టికాహార పదార్థాలు అందుకున్న గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు వాళ్ళ ఆనందానికి అవధులు లేవు. తమ కోసం హైదరాబాద్ నుండి వచ్చి తమ సేవా గుణాన్ని ప్రదర్శించిన వారందరికీ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ తో పాటు వైద్య అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అధికారులు

-నకిలీ విత్తనాలు,ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు
-మండల వ్యవసాయ అధికారి కవిత హెచ్చరించారు






వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 30 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని శనివారం వ్యవసాయ అధికారిని కవిత చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి సంయుక్తంగా ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కవిత ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడారు. మెదక్ జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ఆదేశాల మేరకు వ్యవసాయ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి పార్టీ ఫర్టిలైజర్ విత్తనాలు పురుగుల మందుల దుకాణాల్లో రిజిస్టర్ లను పరిశీలించి విత్తనాలను తనిఖీ చేశామన్నారు. స్టాక్ రిజిస్టర్ లైసెన్స్ కాపీ బిల్ బుక్ విత్తన నిల్వలు ఎరువుల నిల్వలు పరిశీలించామన్నారు. ఎరువుల విత్తన విక్రయాల్లో డీలర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లు పైన రైతు సంతకాలు తీసుకోవాలని సూచించారు. ఈ వర్షాకాలం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే పోలీస్ శాఖ లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. డీలర్ రోజువారీగా క్రయవిక్రయాలను స్టాక్ బోర్డు పై కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అధిక ధరలకు అమ్మిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వీణవంక లో ఘనంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



వీణవంక ప్రతినిధి, మే 30( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు 57 వ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ లో డీసీసీ అధ్యక్షులు గా తన ప్రస్తనం ప్రారంభం చేసి 5 సార్లు ఎమ్మెల్యే గా రెండు పర్యాయలు మంత్రి గా పని చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఐటీ పెట్టుబడులు తెస్తూ రాష్ట్ర అభివృద్ధి లో ప్రత్యేక స్థానం కల్పించుకు న్నటువంటి శ్రీధర్ బాబు గారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వీణవంక మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజే స్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి,సర్పంచ్ జడల శ్రీకాంత్,ఉప మ్యాక శ్రీనివాస్,జిల్లా కార్యదర్శిలు వావినీల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మాజి సర్పంచ్ లు చిన్నాల ఐలయ్య,మ్యాక వీరయ్య,డైరెక్టర్ మాదాసు సునీల్, నల్లగోని సతీష్,నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, అలె మధుసూదన్, గుంటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, ఎల్కపల్లి లక్ష్మణ్, మడ్డి అనిల్, గోటే రాజయ్య, అప్పని శ్రీనివాస్, రమేష్, మోటం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థ నిర్మూలనకే కొనుగోలు కేంద్రాలు

-జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ముధోల్:30మే(తెలంగాణ పత్రిక)



రైతులు దళారి వ్యవస్థను నిర్మూలిం చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభిస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మార్క్ ఫెడ్, మహిళ సంఘాల ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రా న్ని ఆయన చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.3699 మద్దతు ధరను ఇస్తుందని రైతులు దళారులకు విక్రయించకుండా గిట్టుబాటు ధరను పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అభివృద్ధి చేసేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతుం దన్నారు. వ్యవసాయ పనిముట్ల ను సబ్సిడీ కింద అందజేస్తుందని పేర్కొ న్నారు. రైతులు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసిన ట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీ వో లవకుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్,ఏవో రచన, సర్పంచ్ షబానా ఏజాజో ద్దిన్,ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్,మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సా గౌడ్, ఐకేపీ సిబ్బంది,ఆయా గ్రామాల సర్పంచ్ లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే రామారావ్ పటేల్

తానూర్30మే( తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం 84 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను ఎమ్మెల్యే రామారావ్ పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆనందరావ్ పటేల్, ఎమ్మార్వో మహేందర్ నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామ సర్పంచ్ లు, లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ చిన్నారి ఎర్ర ప్రాణ్య కు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటూ



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 30

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో మెదక్ ప్రాంతానికి చెందిన ఐదేళ్ల చిన్నారి ఎర్ర ప్రాణ్య ఐ/శ్రీ ఎర్ర ప్రసాద్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించింది. ఎర్ర ప్రాణ్యా ఫిబ్రవరి 2న హైదరాబాద్ నగరంలో నిర్వహించిన కీబోర్డు ప్రతిభ పోటీల్లో పాల్గొని గంట పాటు కీబోర్డును ఆపకుండా వాయిస్తూ రికార్డు సృష్టించారు. ఈ పోటీల్లో 22 దేశాల నుంచి 2000 మంది కీబోర్డ్ వాయిద్యా కారులు పాల్గొన్నారు .ఇందులో ప్రతిభ చూపిన 777 మందికి రికార్డుల్లో చోటు లభించింది ప్రాణ్యాకు శుక్రవారం గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు అందజేశారు.తన కూతురు ప్రాణ్య ప్రతిభకు ఇంతటి గుర్తింపు వచ్చినందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తము చేస్తున్నారని ఎర్ర ప్రసాద్ తెలిపా రు. మెదక్ పట్టణానికి చెందిన ఎర్ర ప్రసాద్ మహా న్యూస్ ఛానల్ రిపోర్టర్ గా మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గా ఉన్నాడు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్

శంకర పట్నం, మే 30,తెలంగాణ పత్రిక.



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం-2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా "అమ్మ మాట--అంగన్వాడి బడిబాట" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యతో పాటు సామాజిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు.అనంతరం చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్, గ్రామ కార్యదర్శి నరసయ్య, అంగన్వాడి టీచర్లు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## తండ్రిని పోషించని కొడుకులపై ఫిర్యాదు



జగిత్యాల మే 30 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రూరల్ మండలం శంకులపల్లి గ్రామం శివాజి వాడ కు చెందిన సంఘవేణి శంకర్( 61)అనే వృద్ధుడు తన కన్న కొడుకులు ఉద్యోగాలు చేసుకుంటూ పోషించడం లేదని,ఇంట్లోంచి వెళ్లి పొమ్మని వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో శనివారం ఆర్డీవో పి.మధు సూదన్ కు ఫిర్యాదు చేయగా ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు.అనంతరం అ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తన గోడు వినిపించారు.తన పెద్ద కొడుకు లీలాధర్ మగ్గిడి ఎస్టీ గురుకుల పాఠశాల లో ఉపాధ్యాయుడిగా, చిన్న కొడుకు సూర్యనారాయణ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూ నన్ను పోషించడం లేదని,వైద్య ఖర్చులు పెట్టక పోగా పెద్ద కొడుకు ఇంట్లోంచి వెళ్లిపొమ్మని వేధింపులకు గురి చేస్తున్నాడని తనకు నెలకు రూ. 10 వేలు చొప్పున ఇద్దరు కొడుకుల నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని కలెక్టర్,ఎస్పీ,ఆర్డీ ఓ,లను కోరారు.వృద్ధుని వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి.సి.హన్మంత్ రెడ్డి, గౌరి శెట్టి విశ్వ నాతం,ఎం.డి.యా కూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులు మిల్లర్లు సమన్వయంతో పని చేయాలి





-తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 30 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండల కేంద్రంలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటుచేసిన గోదాం ను బొమ్మారం లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని దిగుమతి చేపట్టాలని సూచించారు. సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిల్లుల్లో నిర్వహిస్తున్న రికార్డును తనిఖీ చేసి ధాన్యం నిల్వల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం లారీలను ఆలస్యంగా చేయకుండా వెంటనే దిగుమతి చేసుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని మిల్లర్లకు సూచించారు. రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరానికి అనుగుణంగా ఏర్పాటు చేసుకొని వేగవంతంగా ధాన్యాన్ని దిగుమతి చేపట్టాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరిగితే రైతులు నష్టపోతారని పేర్కొన్నారు. దాన్యం సేకరణ నిల్వ రవాణా ప్రక్రియను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మిల్లర్లు కలిసి పనిచేయాలని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్ఞాన జ్యోతి పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు ఉన్నారు.

## దోసలగూడెంలో సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం

-నిర్మాణానికి ఇష్టారీతిన పర్మిషన్ ఇచ్చిన పంచాయతీ అధికారులు
-అక్రమ నిర్మాణాలను ఆపే అధికారే లేదా?
-రోడ్డు మీద అయినా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు?
-కలెక్టర్ కు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు కూడా స్పందన కరువా?
-దిక్కు తోచని స్థితిలో ఫిర్యాదుదారులు...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 30





పంచాయతీ అధికారులకు పైసలిస్తే ఇంటి నిర్మాణానికి స్థలంతో సంబంధం లేకుండా సెట్ బ్యాగ్ లేకుండా విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకోవచ్చు అనడానికి మండల కేంద్రంలోనీ దోశలగూడెం కాలనీకి చెందిన బరిగేల కళ్యాణి నిర్మిస్తున్న ఇల్లు నిదర్శనం వివరాలకు వెళితే గత సంవత్సరంలో దోసలగూడెం కాలనీలో బరిగెల కళ్యాణి భర్త రాజు అనువారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు అయినది. కాగా వీరికి ఉన్న స్థలంలో ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుకు ఆనుకొని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. బరిగేలా నర్సింలు, పత్తిరి సతీష్ అనువారు తమ కాలీ స్థలాలు ఇంటి నిర్మాణం వెనుక ఉన్నాయని భవిష్యత్తులో తాము ఇంటి నిర్మాణం చేసుకుంటే ఎలాంటి వాహనాలు వెనుకకు రాలేవని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ చేసుకొని ఇంటిని నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి 2025 నవంబర్19 తేదీన తమ ఇండ్ల ఆవరణలో ఎలాంటి సేట్ బ్యాగ్ లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని, దీనికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వరాదని, సెట్ బ్యాక్ అయ్యాకే పనులు ప్రారంభించాలని ఆక్షేపణ పత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుండా బేస్ మీట్ వరకు నిర్మాణ పనులు జరగడంతో తిరిగి మళ్లీ అభ్యంతరం తెలపడంతో సదర్ పంచాయతీ కార్యదర్శి ఇంటి నిర్మాణ పనులను తెలుపుదల చేశారు. పంచాయతీ కార్యదర్శి నిర్మాణదారులతో ఇంటి పక్కన వారికి ఎలాంటి అభ్యంతరం లేదని రాతపూర్వకంగా ఇస్తేనే ఇంటి నిర్మాణ పనులు చేసుకోవడానికి అవకాశం ఇస్తానని లేనిచో నిర్మాణ పనులు నిలపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఇంటి నిర్మాణం యజమాని అభ్యంతరం తెలిపిన వారిపై ఒత్తిడి తీసుకొచ్చి తామే ఒక తెల్ల కాగితంపై ఎలాంటి అభ్యంతరం లేదని రాసి సదరు నర్సింలు, సతీష్ లతో బెదిరించి సంతకాలు చేయించి పంచాయతీ కార్యదర్శి కి ఇచ్చినట్లుగా బాధితులు తెలియజేశారు. తిరిగి పనులు మొదలవులతో పంచాయతీ కార్యదర్శి దగ్గరికి వెళ్లి ఇదేంటని అభ్యంతరం తెలిపిన వారు అడుగగా మీరు ఎలాంటి అభ్యంతరం లేనట్టు లెటర్ ఇచ్చినందుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అట్టి లెటర్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని వారు ఎంత చెప్పినా పంచాయతీ కార్యదర్శి వినకపోవడంతో ఈనెల 5 11వ తేదీలలో రెండు సార్లు ప్రజావాణిలో సైతం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం ఏంటని కలెక్టర్ అధికారులను పంపిస్తానని సమాధానం చెప్పి పంపించారు. రెండవసారి ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు నిర్మాణ ఫోటోలతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, గంభీరావుపేట ఎంపీ ఓ ఫిర్యాదుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచారణకు వచ్చినట్లుగా తెలుసుకొని, అక్కడికి ఫిర్యాదుదారులు వెళ్ళాగా ఎంపీ ఓ సైతం ఇంటి నిర్మాణం కచ్చితంగా చేసుకొని తిరతారని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని వారికి తెలుపగా, ఇదే విషయాన్ని రాతపూర్వకంగా వ్రాసియమని సదరు ఫిర్యాదుదారులు ఎంపీఓను కోరినట్లు తెలిపారు. ఆఫీస్ కి వస్తే అధికారికంగా రాసి ఇస్తానని ఎంపీవో తెలుపగా ఫిర్యాదారులు సదరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళగా మళ్లీ ఇక్కడికి ఎందుకు వచ్చారని ఎదురు ప్రశ్నించిన ఎంపిను చూసి ఫిర్యాదుదారులు అవాక్కయ్యారు రాతపూర్వకంగా రాసిస్తానని రమ్మని చెప్పి ఇలా మాట్లాడుతున్నారేంటని అడుగగా ఇక్కడి నుండి వెళ్లకపోతే మీపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని ఎంపీ ఓ ఫిర్యాదారులను బెదిరించినట్లుగా తెలిపారు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుకు సైతం స్పందన లేకుండా పోయిందని, పంచాయతీ కార్యదర్శులు పలుమార్లు సందర్శించిన పనులు ఆపుతానని తెలుపుతూ వారితో కుమ్మక్కై డబ్బులకు కక్కుర్తి పడి విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చాడని అందుకే ఈ విధంగా రోడ్లపై విచ్చలవిడిగా ఇంటి నిర్మాణలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మీకు ఏదైనా కావాలంటే నిర్మాణం చేస్తున్న వారితో మాట్లాడి మీకు సెటిల్మెంట్ చేస్తానని పంచాయతీ కార్యదర్శి చెప్పడం దారుణమన్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే ఇంత దిగజారిపోతే ఇక తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక చివరికి విలేకరులను సాంప్రదించాల్సి వచ్చిందని వారు తమ ఆవేదనను విలేకరులతో తెలుపుకున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు ఇట్టి నిర్మాణంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, విచారించి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 30



జూన్ 5 నుండి 12, 2026 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం ఐ డి ఓ సి కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,399 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని, వారి కోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పరీక్షల నిర్వహణ కోసం నాలుగు మంది చీఫ్ సూపరింటెండెంట్లు, నాలుగు మంది డిపార్ట్మెంటల్ అధికారులు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు .విద్యార్థులు పరీక్షలకు ముందురోజేతమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవాలని పరీక్ష జరిగే రోజు కనీసం గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో విద్యుత్ సరఫరా, రవాణా, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, వైద్యశాఖ ప్రతినిధి డా. టి. ప్రతాప్, విద్యుత్ శాఖ డీఈ పి.ఎస్.వి.ఎస్. నందయ్య, ఇల్లందు మున్సిపాలిటీ ప్రతినిధి డి. శ్రీనివాస్, ఆర్టీసీ ప్రతినిధి కె. మోహన్రావు, డీపీఓ కార్యాలయ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, పోస్టల్ శాఖ ప్రతినిధి ఎం.డి. అలీం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి ఎం. అశోక్, పోలీసు శాఖ ప్రతినిధి పి.డి. క్రిస్టఫర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఎస్. మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్య పరిచే శక్తి ఒక్క సీఐటీయు కి మాత్రమే ఉన్నది

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 30:(తెలంగాణ పత్రిక):-



సమాజాన్ని చైతన్యపరిచి దశా దిశను చూపించే శక్తి సిఐటియుతోనే సాధ్యమాని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు స్థానిక లేబర్ అడ్డ వద్దా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి కార్మిక జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేవలం కార్మికుల వేతనాల పెంపు నియామకాల పరిరక్షణ కోసం మాత్రమే కాక కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్యపరిచే శక్తిగా ఎదిగిందని వారు తెలిపారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కార్పొరేటీకరణ ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోర్టు వాటి నిబంధనలు కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ విధానాల ద్వారా కార్మిక వర్గాన్ని అసంఘటిత గా మార్చే కుట్రలను సిఐటియు వ్యతిరేకిస్తుందని వివరించారు. వాటి సాధన కోసం నిరంతరం పోరాటం సాగిస్తుంది తెలిపారు. దేశంలోని కార్మిక వర్గం మాత్రమే కాకుండా రైతాంగ వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగ శ్రామికులు తాడిత పీడిత ప్రజలను ఒక పోరాట వేదికగా తీసుకురావడం కాలానుగుణంగా అవసరమన్నారు. దేశాన్ని కులం మతం ప్రాతిపదికన పాలించే శక్తులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్తారని వారన్నారు. నేడు 70 లక్షల పైగా సభ్యత్వం కలిగి న సిఐటియు అత్యంత ప్రభావంతమైన కార్మిక సంఘాలలో ఒకటిగా నిలబడిందని దాని పట్ల కార్మిక వర్గ విశ్వాసానికి నిదర్శనం అన్నారు. దేశీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ కార్మిక ఉద్యమాల్లో కూడా సిఐటియు తగిన ముద్ర వేసిందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిఐటి యు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రవినాయక్, మల్లయ్య, లక్ష్మీనారాయణ, నారాయణ, ఎమ్మెస్ నాయుడు, సయ్యద్, వెంకటయ్య, భవన నిర్మాణ సంఘం జిల్లాఅధ్యక్షులు కేశవులు, స్థానిక నాయకులు వల్లాల రవి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం వేదికగా నూతన ప్రజా సంఘం ఏర్పాటు

**-ప్రజా పోరాట సమితి పేరును ఖరారు చేసి కమిటీ ప్రకటించిన ప్రజా ఉద్యమ సారథులు, ప్రముఖ సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని...**

వాజేడు తెలంగాణ పత్రిక ప్రతినిధి కీసరి ప్రసాద్.









వాజేడు, మే 30: ప్రజా సమస్యల సాధన పోరాటంలో యువత ముందుండాలని, యువతతోనే ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతుందని, సమస్యల పరిష్కారంలో యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు జాడి ఈశ్వర్ నేతకాని. గత సంవత్సర కాలంగా ధర్మారం వేదికగా రోడ్డు సమస్యలపై ముందుండి, సమస్యల గళం ఎత్తి పోరాడుతున్న యువ నాయకుడు ముత్తేబోయిన మహేందర్ ను అభినదించారు. అలాగే ప్రజా సమస్యల సాధనకై పోరాడుతున్న యువకుల అభిప్రాయాల మేరకు వాళ్లకు "ప్రజా పోరాట సమితి" పేరుతో సంఘం పేరును ప్రకటించడం జరిగింది. అనంతరం ప్రజా పోరాట సమితి సంఘం అధ్యక్షుడిగా ముత్తేబోయిన మహేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సంఘం అడహాక్ కమిటీ నీ ప్రకటించారు. ఏలేటి గణేష్ ను ప్రధాన కార్యదర్శిగా, కుమ్మరి శ్రీనాథ్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా, గగ్గూరి నాగేంద్ర బాబు ను సహాయ కార్యదర్శి గా ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రజా పోరాట సమితి నూతన కమిటీ యువ నాయకత్వానికి ప్రజా ఉద్యమ సారథులు, ప్రముఖ సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన యువ నాయకులు మాట్లాడుతూ మా అభ్యర్థన మేరకు మాకు కమిటీ వేసిన జాడి ఈశ్వర్ నేతకాని అన్నగారికి ధన్యవాదములు తెలిపారు. మాపై పెట్టిన బాధ్యతను, నమ్మకాన్ని వొమ్ము చేయకుండా, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. త్వరలో ధర్మారం , చెరుకూరు రోడ్డు నిర్మాణం కొరకు ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ స్థాయి ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్టు, అట్టి ఉద్యమానికి పార్టీలకతీతంగా, సంగాలకతీతంగా ప్రజలందరూ తరలి రావాలని ఆ సంఘం కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐవైఎఫ్ వినతిపత్రం**

ఆదిభట్ల సర్కిల్ మే 30 ( తెలంగాణ పత్రిక )



రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం,విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకువస్తూ భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేయడం ఆందోళనకరమని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాశాఖ అనుమతులు,అకడమిక్ క్యాలెండర్ ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించాల్సి ఉండగా,కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ముందస్తుగానే అడ్మిషన్లు చేపట్టి తల్లిదండ్రులను ఆకర్షించేందుకు వివిధ రకాల ప్రకటనలు చేస్తున్నాయని తెలిపారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఉన్న ఆందోళనతో ముందుగానే ఫీజులు చెల్లించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, పాఠశాలలు విద్యాశాఖ నిర్ణయించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు.ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం, అనధికారికంగా ఫీజులు వసూలు చేయడం, తల్లిదండ్రులను మభ్యపెట్టే ప్రకటనలు చేయడం వంటి చర్యలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా హక్కులు, నిబంధనలు, మార్గదర్శకాలను అమలు చేయడం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అక్షయ్, శివ, త్రినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు గ్రీన్ సిగ్నల్

**-సిరిసిల్ల మండలంలోని 6 పాఠశాలలకు అనుమతి**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక




2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ (ఎల్‌కేజీ, యూకేజీ) తరగతుల నిర్వహణకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి తెలిపారు.సిరిసిల్ల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు నెహ్రూ నగర్, గోపాల్ నగర్, బి.వై. నగర్, వెంకంపేట, పద్మనగర్, అంబేద్కర్ నగర్ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నాయి.ఈ తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో పాటు ఆంగ్ల మాధ్యమ బోధన కోసం ఒక ఇన్‌స్ట్రక్టర్, చిన్నారుల సంరక్షణ కోసం ఒక ఆయాను ప్రభుత్వం నియమించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి పాఠశాలకు రూ.1 లక్ష గ్రాంట్‌ను కేటాయించి వర్క్‌బుక్స్, యూనిఫాంలు, ఆట వస్తువులు, కార్పెట్లు, ఫర్నిచర్, రీడింగ్ చెయర్స్ తదితర సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులకు ఆకర్షణీయమైన విద్యా వాతావరణం కల్పించేలాతరగతి గదుల గోడలపై విద్యా సంబంధిత చిత్రాలు, బొమ్మలు రూపొందిం చనున్నట్లు తెలిపారు. అదనంగా విద్యార్థులందరికీ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించ బడుతుందని చెప్పారు. మూడు నుంచి ఐదు సంవత్సరాలవయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి దూస రఘుపతి తల్లిదండ్రులను కోరారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

శంకరపట్నం, మే 31,తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు బడుగు డైనమిక్ లీడర్ దుద్దిల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శనివారం శంకర పట్నం గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పొన్నాల ఆశిష్ అధ్యక్షతన శంకరపట్నం మండల జనరల్ సెక్రెటరీ మరియు గ్రామ సర్పంచ్ మరవెని రాజయ్య, ఉప సర్పంచ్ గట్టు శ్రావణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదినం పురస్కరించుకొని మహాత్మా గాంధీ పథకం ద్వారా దినసరి కూలీలుగా పనిచేస్తున్న వారందరికీ పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని

## మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల ప్రణీత్

అబ్దుల్లాపూర్మెట్ మే 30 ( తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని అబ్దుల్లాపూర్మెట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల ప్రణీత్ యాదవ్ శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారితో స్థానిక రాజకీయాలపై చర్చించారు.ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ గతంలో ఎన్ ఎస్ యు ఐ లో ఉన్నప్పుడు తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ఘనంగా సిఐటియు 56 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-మాల్ వ్యాపార కేంద్రంలో జెండా ఆవిష్కరణ**

యాచారం మే 30 ( తెలంగాణ పత్రిక )



కార్మిక వర్గ ఐక్యత,హక్కుల పరిరక్షణ,సంక్షేమమే లక్ష్యంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) గత 55 ఏండ్లుగా పోరాటాలు కొనసాగిస్తోందని సీఐటీయూ యాచారం మండల కన్వీనర్ సభావాట్ చందు నాయక్ పేర్కొన్నారు.కార్మిక వ్యతి రేక విధానాలు,నయా ఉదారవాద ఆర్థిక విధానాలు,పెట్టుబడి దారీ దోపిడీకి వ్యతిరేకంగా సీఐటీయూ నిరంతరం ఉద్యమిస్తోందన్నారు.సీఐటీయూ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మాల్ వ్యాపార కేంద్రంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు.1970 మే 30న కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ,శ్రమజీవుల సంక్షేమం,దోపిడీకి వ్యతిరేక పోరాటాల లక్ష్యంతో ఏర్పాటైందన్నారు.అప్పటి నుంచి దేశవ్యాప్తంగా పారిశ్రామిక,అసంఘటిత,ప్రభుత్వ రంగ కార్మికులను ఐక్యం చేస్తూ వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,సామాజిక రక్షణ,కార్మిక చట్టాల అమలుకు అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.సత్యనారాయణ,ఎస్ రాములు,ఎస్ భాస్కర్, గోపాల్, బాలరాజ్, సత్యానంద్, జహంగీర్ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ ఎంపీపీ శ్రీవిద్యా రాజు ను పరామర్శించిన సిద్ధార్థ

మాడుగులపల్లి//నల్గొండ//మే 30:(తెలంగాణ పత్రిక):-



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మాడుగులపల్లి మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్యా రాజు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం కోల్పోవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ప్రమాదం గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నరు. అనంతరం సిద్ధార్థ, శ్రీవిద్యా రాజు మరియు వారి బాబు త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి చొక్కారావు, మారుతి వెంకట్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని శ్రీవిద్యా రాజు కుటుంబ సభ్యులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ఓదెల మే 30 తెలంగాణ పత్రిక




ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకోవడం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓదెల మల్లన్న ఆశీస్సులతో మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్‌గా వ్యవహరించిన శ్రీధర్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల అశోక్, సురేష్ తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతమల్ల వెంకమ్మ పార్థివ దేహానికి నివాళులు నల్లమోతు సిద్ధార్థ



మాడుగులపల్లి//నల్గొండ//మే 30:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ చింతమల్ల జనార్ధన్ తల్లి వెంకమ్మ మరణ వార్త స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని, వారి గ్రామానికి చేరుకుని వారి యొక్క పార్థివ దేహాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆమె పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చింతమల్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకుని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, దివంగత వెంకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మారుతి వెంకట్ రెడ్డి, చింతమల్ల మోహన్, నక్క సైదులు, పెరుమాళ్ళ వినయ్, బొమ్మకంటి మల్లేష్, నూకపంగా మనోజ్, గడ్డం కరుణాకర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని దివంగతురాలికి నివాళులు అర్పించారు.

## చివరిగింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం

-పంట ముందస్తు ప్రణాళికలో ఎమ్మెల్యే, అధికారులు విఫలం.
-డీఫాల్టు రైసుమిల్లులకు సేకరణ అనుమతులెలా ఇస్తారు..
-బిజెపి నేతల ఆందోళనలతోనే సర్కారులో వణుకు..
-బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజం..

పెద్దపల్లి,ప్రతినిధి పెద్దపల్లి, మే30 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలో సాగు విస్తీర్ణం పంటల రాబడిని అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, ఇది స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు చేతగాని తనమేనని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు గొట్టెముక్కుల సురేష్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. దాన్యం సేకరణను వెంటనే పూర్తి చేయాలని, చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని సంజీవరెడ్డి స్పష్టం చేశారు. బిజెపి చేపట్టిన రైతుభరోసా యాత్రతో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల్లో వణుకు మొదలై లారీలు సమకూర్చి దాన్యం సేకరణ ప్రారంభించారని తెలిపారు. ఇంకా 50శాతం దాన్యం కొనుగోలు కేంద్రాల్లో మగ్గుతోందన్న ఆయన, ఇటుకబట్టీల లారీలను దాన్యం కొనుగోలు కొరకు వినియోగించాలని సూచించారు. బార్దాన్లు, సుతిలుతాడు చివరకు దబ్బణం సూది కూడా కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తున్నా దాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శలు చేశారు. రూ.700కోట్ల బకాయిలుండగా.జిల్లాలో దాదాపు 360రైసుమిల్లులు ఉన్నాయని అందులో 70వరకు డీఫాల్టర్లు ఉన్నారని వారివద్ద రూ.700కోట్ల బకాయిలు ఉన్నాయని సంజీవరెడ్డి తెలిపారు. వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశాలు ఉన్నా తిరిగి వారికి దాన్యం కొనుగోలు అనుమతులు ఎలా ఇస్తారని నిలదీశారు. ఇందులో ఎమ్మెల్యేతో పాటు అధికారులకు వాటాలు అందుతున్నాయని ఆరోపించారు. దాన్యం తూకంలో మోసం జరుగుతున్నా ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ డ్రామాలు పక్కనపెట్టి దాన్యం కొనుగోలును వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో మరోసారి ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని సంజీవరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బెజ్జంకి దిలీప్ కుమారు, శివంగారి సతీష్, కందుల శ్రీనివాస్, భూతగడ్డ రాజ్ కుమార్, కాసనగొట్టు విజయ్, రామగిరి అఖిల్, మిట్టపల్లి ప్రవీన్ కుమార్, వెంకట క్రిష్ణ, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమ్మెకు మద్దతు తెలిపిన మండల బిజెపి నాయకులు




-మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గత 5 రోజులుగా కొనసాగుతున్న వివోఏల నిరసన దీక్షకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వివోఏలు దీక్షలు చేపట్టిన సమయంలో ప్రస్తుతం మంత్రి పదవిలో ఉన్న సీతక్క మద్దతు తెలిపి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కనీస మద్దతు ధరతో పాటు జీవిత బీమా, ఆరోగ్య బీమా కల్పించి సెల్ఫ్ ఎంప్లాయీస్‌గా గుర్తిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా వివోఏల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ. 20 వేలుగా నిర్ణయించాలని, ఆరోగ్య భద్రతతో పాటు ప్రమాద బీమా అమలు చేయాలని, ఎస్ఇఆర్ పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన వివోఏలను సీసీలుగా గుర్తించాలని, జీవో 58ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు మండల వివోఏల సంఘం నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా కొనసాగుతున్న దీక్షల దశలోనే సమస్యలను పరిష్కరించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు నాయకులు పత్తి స్వామి సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ స్వామి దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి తిరుపతి దేవా గౌడ్ నరసింహులు శ్రీనివాస్ గౌడ్ లింగం పుల్యానాయక్ రాజు బాలయ్య నవీన్ దేవేందర్ సత్యం తో పాటు వివో ఉపాధ్యక్షురాలు మమత కార్యదర్శి కీర్తి కోశాధికారి హారతి సహాయ కార్యదర్శి ఇస్లావత్ పద్మ సభ్యులు మంజుల రజిత మయూరి లక్ష్మి శిరీష సంతోష పద్మ పద్మా రెడ్డి మల్లేశ్వరి నవీన తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత చదువులు అభ్యసించాలి





-అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలి
-సోషల్ మీడియాను పరిమిత స్థాయిలో వినియోగించాలి
-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు అభ్యసించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద స్నేహ (సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్ మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడో లేస్సెంట్) సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ. ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు. అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణ ప్రకటించారని గుర్తు చేశారు. జూన్ 12 వ తేదీ వరకు 10 థీమ్ లతో వివిధ శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలుగా, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనుకున్న ఉద్యోగాలు, రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని తెలిపారు. పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, బెల్లం, ఖర్జూర, కోడిగుడ్లు, కూరగాయలు తినాలని సూచించారు. ప్రోటీన్, విటమిన్స్ ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు డ్రాప్ ఔట్ కావద్దని, ఉన్నత విద్యాబ్యాసం చేయాలని సూచించారు. స్నేహ సంఘాల విద్యార్థులు ఆరోగ్య, ఆర్థిక, తమకు వచ్చే సమస్యలపై చర్చించాలని తెలిపారు. ఆర్థిక విషయాలపై అవగాహన పొందాలని, బ్యాంక్ అకౌంట్ తీయడం, ఆర్థిక నిర్వహణపై నేర్చుకోవాలని సూచించారు. స్నేహ సభ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

-షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మహిళలు, యువతులు, బాలికలు షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ మహేష్ బి గితే పిలుపు నిచ్చారు. స్కూల్, కాలేజ్, పని చేసే చోట మహిళలు, విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్లో సంప్రదించాలని సూచించారు. భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలు పబ్లిక్ కాకుండా .. ప్రైవేట్ గా పెట్టుకుని వినియోగించాలని ఎస్పీ సూచించారు.జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

-టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంఛార్జీ సలేంద్ర యాదవ్

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )




ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది, ధాన్యం కొనుగోళ్ల జాప్యంతో అన్నదాతలు అరిగోసపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ రాష్ట్రసేన పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సలేంద్ర యాదవ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం నానా తంటాలు పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, తాలు పేరుతో ధాన్యం కాంటా వేయటంలో ఆలస్యం చేస్తుండటంతో, రైతన్నలు రోజుల తరబడి కేంద్రాల్లోనే గడపాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. దళారులకు అమ్మితే కనీస మద్దతు ధర రావడం లేదని ప్రభుత్వానికే అమ్మడానికి రైతులు రోజుల కొద్దీ ఎదురు చూడాల్సి పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గోనె సంచులు, లారీల కొరత కారణంగా ధాన్యాన్ని తరలించడంలో ఆలస్యమవుతుండటం, అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోయి రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని వాపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లముందే కొట్టుకుపోతుంటే వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మబలిదానాలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి సోయిలేకుండా పోయిందన్నారు. రైతన్న ప్రాణాలకు, వారి కష్టానికి గుర్తింపు ఇచ్చి వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అసాధారణ జాప్యంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, వరి, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను తక్షణం వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లం భూమేష్, చిట్టిమల్ల హనుమాన్లు, కల్వల రవీందర్, కళ్ళ తిరుపతి, అంబాల మహేష్, గడ్డం నరసింహులు, బుడిగె మహేష్‌గౌడ్ తదితరలు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో ఘనంగా సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం

**-సీఐటీయూ జండా ఆవిష్కరించిన జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్**

పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ( తెలంగాణ పత్రిక )

కార్మిక వర్గ పోరాటాల అగ్రగామి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం అత్యంత ఘనంగానిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సీఐటీయూ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ విప్లవాత్మక నినాదాల మధ్య సంఘం సీఐటీయూ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ.. 1970 మే 30న 'ఐక్యత -- పోరాటం' అనే నినాదంతో, కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఆవిర్భవించిన సిఐటియు, నేటికి 55 ఏళ్లు పూర్తి చేసుకుని 56వ వసంతంలోకి అడుగుపెట్టడం శ్రామిక వర్గానికి గర్వకారణమన్నారు. పెద్దపల్లి జిల్లాలోని పరిశ్రమలు, అసంఘటిత రంగాలు, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తోందని గుర్తుచేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలి. జిల్లాలోని ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సామాజిక భద్రత కల్పించాలి. పెద్దపల్లి జిల్లాలోని పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రాబోయే రోజుల్లో పెట్టుబడిదారీ విధానాలకు, కార్మిక హక్కులను



కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మరిన్ని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని, ఈ పోరాటాలలో జిల్లాలోని కార్మికులు, కష్టజీవులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే అశోక్, ఎం శ్రవణ్, జంగపల్లి. నరేష్, ఎండీ ముస్తఫా, వెన్న. నాగరాజు, రాజశేఖర్, ఓదెలు, కొండయ్య, దేవేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

**-పండగ వాతావరణంలో ఇండ్లను ప్రారంభించాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక

వచ్చే నెల 1 వ తేదీన (సోమవారం) జిల్లా వ్యాప్తంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, పండగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సామూహిక ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అర్హులైన వారిని ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తి చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సోమవారం మొత్తం 2750 ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. సోమవారం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం అన్ని మండలాలు, గ్రామాల్లో పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సంబంధిత మండల ప్రత్యేక అధికారి బాధ్యత తీసుకుని కార్యక్రమాలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. అన్ని ఇండ్లను పూలతో ముస్తాబు చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల



ప్రారంభోత్సవాల్లో ప్రజాప్రతినిధులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అందరికీ ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. సమన్వయంతో పని చేసి సామూహిక ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

# ఎంఎస్పి ప్రకటనలో రైతులను మరోసారి మోసం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం

మాడ్గులపల్లి//నల్గొండ//మే 30:(తెలంగాణ పత్రిక):-

పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా పెరిగిన ఖర్చులను విస్మరించి 2026కరెంటు సీజన్ కు సంబంధించి కనీసం ధరలు ఎంఎస్పి నామమత్రపు పెంపును ప్రకటించడం ద్వారా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి భారతదేశ రైతులు మోసం చేసింది. విత్తనాలు ఎరువులు పురుగు మందులు డీజిల్ పెట్రోల్ విద్యుత్ నీరు వంటి సాగు పెట్టుబడును సాగు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ముఖ్యంగా పశ్చిమాసియా సంక్షేమం దుష్ట ప్రకటించిన ఈ మాత్రం ఈ పెంపు ఏమాత్రం సమంజసంగా లేదు 2026 -27ఖరీఫ్ పంటలకు సంబంధించి ఎం ఎస్ పి ప్రకటన నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరి మరోసారి బట్టబయలు చేసింది సమగ్ర సాగువేయం సీటు ప్లస్ 50% కంటే కనీసం 50% అధికంగా ఎంఎస్పిని అందించేలా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని పదేపదే హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పుడు ప్రకటించిన కొత్త ఎమ్మార్పీ ఇస్తాయి. చాలా తక్కువగా ఉన్నది ఇది ఇప్పటికీ ఏ టు ప్లస్ ఎఫ్ఎల్ ఖర్చుల ఆధారంగానే నిర్ణయించబడినది. వాస్తవ సాగువేయానికి కంటే చాలా తక్కువగా ఉన్నాయి. దేశవాప్తంగా ఉన్న రైతు తమ పంట ఉత్పత్తులను ఈధరలకే విక్రయించాల్సి వస్తే వారు భారీ నర్తన చవిచూడక తప్పదు. గత సంవత్సర కాలంలో సాగుకు అవసరమైన అన్ని రకాల పెట్టుబడి వస్తువులు ధరలు ఆకాశాన్ని పచ్చి మాంసం పరిస్థితిని సాకుగా చూపిస్తూ పొదుపు చర్యల పేరుతో ప్రజలపై మరింత భారాలను మోపుతున్నారు. ఇప్పటికే ఎరువుల కోరుతూ మొదలైంది దీన్ని అవసరంగా చేసుకుని అక్రమ నిల్వదారులునల్లబదాల్లో భారీ లాభాలు ఆశిస్తున్నారు. తీవ్రమైన వ్యవసాయ సంక్షోభ కారణంగా రైతుల ఆత్మకూరు నిరాకంగా సాగుతున్నాయి. అని తాజా ఎన్సీఆర్ బి గుణాంకాలు కూడా స్పష్టం చేస్తున్నాయి. ఈ సంక్షోభం నుండి బయటపడటానికి ఏకైక మార్గం ఏమిటంటే సమగ్ర ఉత్పత్తి వేగం కంటే ఒకటిన్నర రేట్లు అధికంగా ఎంఎస్పి నిర్ణయించడం ఇదే



సమయంలో భూమి లేని నిరుపేదలకు రైతులకు కౌలు రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని అదే విధంగా శాస్త్రీయ పద్ధతిలో యం స్ పి నీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు యం స్ పి జీవో కాపీలను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి, అశోక్ రెడ్డి, మండల కార్యదర్శ దేవి రెడ్డి మల్లారెడ్డి, భూపతి రెడ్డి, పోత్రాజు అలుగువెల్లి నర్సిరెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం అఖిలపక్ష సమావేశం

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి వంశీ మోహన్ యాదవ్.**
**-మోహన్ యాదవ్ ని శాలువా కప్పి అభినందించిన బైరి రామచంద్ర యాదవ్.**

తెలంగాణ పత్రిక పుష్పత్తిని ది శేర్లింగంపల్లి మే 30.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శెట్టి వంశీ మోహన్ యాదవ్ కు బేరి రామచందర్ యాదవ్ అభినందనలు. బీసీ కులాల అభ్యున్నతికి పాటు పడుతూ అన్ని కులాలను ఏకతాటిపైకి తాటిపైకి తెచ్చి ఉద్యమించాలి. బేరి రామచంద్ర యాదవ్ పిలుపు. హైదరాబాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్, యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్



నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి, పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్, యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిజీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, మరియు బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని శెట్టి వంశీ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపినారు.

## హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటం



నంగునూరు, మే 30(తెలంగాణ పత్రిక)

కార్మిక హక్కుల పరిరక్షణకు సంఘటితమై పోరాడాలని సీఐటీయూ మండల అధ్యక్షురాలు దేవులపల్లి బాల నరసవ్వ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. కార్మిక వర్గ ఐక్యతే లక్ష్యంగా సీఐటీయూ పనిచేస్తుందన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడే శక్తిగా సీఐటీయూ ముందుకు సాగుతుందన్నారు. నంగునూరులో జరిగిన కార్యక్రమంలో నాయకులు దేవమ్మ, నర్సింహులు, కళవ్వ, ఉప్పలయ్య, భాగ్యవ్వ, పర్శరాములు, దండు బాలనర్సవ్వ, సౌజన్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరులో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



నంగునూరు, మే 30(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఐటీ రంగ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిగా శ్రీధర్ బాబు గుర్తింపు పొందారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చెలికాని యాదగిరి యాదవ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, వార్డు సభ్యుడు రాగులకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల కనకయ్య, దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, సందెబోయిన తిరుపతి, మహేందర్ రెడ్డి, దేవులపల్లి లక్ష్మణ్ దేవులపల్లి శ్రీకాంత్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లిలో గ్రామంలో వైభవంగా గ్రామ దేవతల బోనాలు

**-శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు**



పాపన్నపేట, మే 30:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శనివారం ఉదయం నుంచే గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది భక్తులు అమ్మవారు తమ కుటుంబాలను చల్లగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. గ్రామ పెద్దలు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం సమయంలో వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు సమర్పించారు. యువకులు, పోతరాజులు, డీజే చప్పుల మధ్య నృత్యం చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

# ఎన్ వి ఆర్ సమ్మర్ క్యాంప్

## ఆటపాటలతో అట్టహాసంగా ముగింపు

-మెమొంటులు అందజేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 30:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని 17వార్డులో గౌట్ జూనియర్ కళాశాలలో నూకల చారిటబుల్ ట్రస్ట్ మరియు బిఎల్ఆర్ మరియు ఎన్ వి ఆర్ వారు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో భాగంగా క్రీడాకారుల ఆటపాటలతో అట్టహాసంగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిషన్ సెల్లో అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మరియు కౌన్సిలర్లు పలువురు ప్రభుత్వ అధికారులు న్యాయవాదులు జిజేసి వాకర్స్ అసోసియేషన్ వారు మరియు ఎన్ వి ఆర్ మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని ఎటువంటి స్వార్థం లేకుండా ఉచితంగా నెలరోజులపాటు రోజుకి 5000 రూపాయల ఆహారం ఇస్తూ అదేవిధంగా 200మందికి టీషర్ట్స్ పంచడం జరిగింది క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ లను సన్మానించడం జరిగింది.

### భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి

-భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి.

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 30 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల కేంద్రంలో భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి కార్మికులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా నర్రాగిరి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అందరూ ప్రభుత్వం నుంచి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్మికులు అందరూ చేయించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు . భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగి మరణిస్తే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ప్రభుత్వ సంక్షేమ బోర్డు నుండి ఆ యొక్క ఆర్థిక సాయం అందుతుంది. కార్మికులు అనారోగ్యంతో సహజ మరణం చెందుతే 2 లక్షల రూపాయలు, కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో కానీ ఏదైనా ప్రమాదం జరిగి అంగవైకల్యం చెందుతే 5 లక్షల రూపాయలు, కార్మికుల పిల్లల పెళ్లిళ్ల కోసం వివాహ ప్రోత్సాహం 30 వేల రూపాయలు, మహిళా కార్మికులు ప్రసూతి సహాయం 30 వేల రూపాయలు, కార్మికులు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో వైద్య చికిత్స చేసుకునే సమయంలో చికిత్స సహాయం రోజుకు 300 రూపాయలు, కార్మికులు మరణిస్తే 30 వేల రూపాయలు లబ్ధి పొందుతారనిఅన్నారు. ఈ సౌకర్యాలని కార్మికులందరూ ప్రభుత్వం నుండి ఇచ్చేటువంటి ఇన్సూరెన్స్ కార్డులను చేయించుకోవాలని తెలిపారు ప్రభుత్వ నుండి వచ్చినటువంటి ప్రతి పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు

## నిర్వహించాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా జూన్ 1 నుండి 12 వ తేదీ వరకు పర్యావరణ అంశంపై కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మే 30, తెలంగాణ పత్రిక



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు పర్యావరణ అంశంపై కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పర్యావరణ అంశంపై నిర్వహించనున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజూ వారీగా పర్యావరణ అంశంపై కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. అటవీ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయం చేసుకుని కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారిణి అఫ్జల్ బేగం, ఉద్యానవన అధికారి శరత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు చదువుకుంటే ఓర్వలేక పోతున్న రేవంత్ ప్రభుత్వం

-బిసి ల అఖిలపక్ష సమావేశం హెచ్చరిక.
-ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీం యధాతథంగా అమలు చేయకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి మే 30



అఖిలపక్షాల సమావేశం హెచ్చరిక బీసీలు ఉన్నత చదువులు చదువుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓర్వలేక పోతున్నారని దీనిని మార్చుకోకపోతే పతనం తప్పదని అఖిలపక్ష సమావేశం హెచ్చరించింది. రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థులు ఈ స్కీము ద్వారా ఉన్నత చదువులు చదువుతున్నారు. ఈ స్కీమును దశలవారీగా నీరు గార్చి ఎత్తివేసి కుట్రలు చేస్తున్నారని ఈ వైఖరి మార్చుకోకపోతే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పుతామని అని హెచ్చరించారు. ఈరోజు బషీరాబాద్ ప్రెస్ క్లబ్లో జరిగిన అఖిలపక్ష సమావేశానికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ర్యాగ అరుణ్ కుమార్ అధ్వర్యంలో బిజెపి, టీఆర్ఎస్, బిఎస్పీ, సిపిఐ, సిపిఎం, రిపబ్లిక్ పార్టీ మరియు శివసేన తదితర పార్టీల నాయకులు హాజరయ్యారు. 18 బి.సి సంఘాలు-65 బి.సి కులసంఘాల నాయకులూ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, బి ఆర్ ఎస్ ఆనంద్ గౌడ్, బీజేపీ కత్తి వెంకట స్వామి, కాంగ్రెస్ మరియు బి.సి నాయకులూ నారగోని, లాల్ కృష్ణ, గోరేగే మల్లేష్, నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, పగిళ్ళ సతీష్, రాములు యాదవ్, కిషోర్ యాదవ్, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఫీజుల రియంబర్స్ మెంట్ స్కీం పెట్టిన తర్వాత తెలుగు రాష్ట్రాలలో పేద వర్గాలు ఉచితంగా ఉన్నత విద్యా, వృత్తివిద్యా కోర్సులు చదువుతుంటే అగ్రకులాల ప్రభుత్వాలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. విద్యా అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జ్ ఒక తీర్పులో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసుకోవాలని తీర్పు చెప్పింది. ఆ తరువాత అటు ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత వాపస్ ఇవ్వాలని తీర్పు చెప్పింది. కోర్టు తీర్పు ప్రకారం చాలా కాలేజీలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. ఫీజులు వసూలు చేస్తున్నారు. కోర్టు తీర్పులు ప్రజా వ్యతిరేకంగా రావడం చాల దురదృష్టకరం. ప్రభుత్వ కుట్ర వలన తీర్పు ఇలా వచ్చింది. దీని వలన బీసీ / ఎస్ సి / ఎస్ టి విద్యార్థులు ఉన్నత విద్యాకు దూరమవుతున్నారు. ఇది యిలా యుండగా కేసు కోర్టులో నడుస్తుంది. ఇంకొకవైపు ప్రభుత్వం జీవో .చీూ. 07ను ఏప్రిల్ 30న జారి చేసింది. ఈ GO చూడడానికి బాగానే యుంది. కాని పేద వర్గాల చదువుకోకుండ చేస్తే కుట్ర ఇందులో యుంది. ఈ జీవో ప్రకారం ఫీజులు/ స్కాలర్ షిప్ విద్యార్థుల ఖాతాలో వేయాలని యుంది. విద్యార్థుల ఖాతాలో వేస్తె - కాలేజిలు ఎందుకు అడ్మిషన్లు ఇస్తారు? విద్యార్థుల ఖాతాలో ఫీజులు వేస్తె కాలేజి యాజమాన్యాలు అడ్మిషన్లు ఇవ్వడానికి కాలేజి యాజమాన్యాలు ఎందుకు అంగీకరిస్తారు? వారి ఫీజులు ఎవరు చెల్లిస్తారు? విద్యార్థులు ఫీజులు కడితేనే అడ్మిషన్ల ఇస్తున్నారు. కావున జీవో ను పూర్తిగా ఉపసంహరించుకోవాలి. గతంలో మాదిరిగానే ఈ స్కీమును అమలు చేయాలి. ఫీజులు కట్టి సోమతా ఉంటే ఈ స్కీమును ప్రభుత్వం ఎందుకు పెడుతుంది. పైగా ఈ స్కీము పెట్టిన తర్వాత పేదవారు ఉన్నత విద్య, సాంకేతిక విద్య చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. కానీ అందుకు విరుద్ధంగా హైకోర్టు సింగిల్ జడ్జ్ ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం GO నెం. 07 జారి చేయడంతో ఈ వర్గాలకు అన్యాయం జరుగుతుంది. దీనితో పేద కులాల వారు చదువు కోవడం ఇబ్బందిగా తయారైంది. దీనితో రాష్ట్రవ్యాప్తం గా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో చాలా మార్పు వచ్చింది. గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ష వలన రెండు తెలుగు రాష్ట్రాలలో 2కోట్ల కుటుంబాలు బాగుపడ్డాయి. గ్రామాలలో సర్వే చేస్తే 80 శాతం ఆళలలో మగ పిల్లలు, ఆడపిల్లలు ఉన్నత విద్య చదివిన వారు చదువుతున్న వారు ఉన్నారు. ఇది సమాజంలో గొప్ప మార్పు తెచ్చింది. ఈ స్కీం పెట్టిన తర్వాత సమాజంలో విప్లమాత్మకమైన మార్పు వచ్చింది. ఈరోజు రోడ్లు వేసే దగ్గర, ఇండ్లు కట్టే దగ్గర మన లేబర్ వారు దొరకడం లేదు. బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, ఒరిస్సా, బీహార్ నుంచి వచ్చిన లేబర్ ను వచ్చి పనిచేస్తున్నారు. ఇది కండ్ల ముందు కనిపిస్తున్న సత్యం. ఫీజురీయిం బర్స్మెంట్ పథకం ఉన్నత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీ విద్యార్థులు రూపాయి ఖర్చు లేకుండా ఇంజినీరింగ్, మెడిసిన్, ఇతర వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ రంగాల్లో రాణించడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి కారణమ య్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పదకంకు ఏటా 2వేల కోట్ల 50 లక్షలు బడ్జెటు కేటాయింపు సరిపోతాయి. తెలంగాణ లో ఐటీ రంగం అభివృద్ధి చెంద డంలో ఈ పథకం ముఖ్యపాత్ర పోషించింది. హైదరాబాద్ నగరం ఐటీ హబ్ గా ఎదిగింది. దాని ఆధారంగా రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభి వద్ది చెందింది. ఈ సంక్షేమ పథకం ద్వారా రూపుదిద్దుకున్న నైపుణ్యం కలిగిన పట్టభద్రుల లభ్యత వల్ల ఇవన్నీ పరోక్షంగా సాధ్యమయ్యాయి. ఫలి తంగా రాష్ట్ర తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. జీడీపీ పెరిగింది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అటకెక్కింది. నేటికి దాదాపు రూ.10 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. చిన్న మొత్తాల్లో బకాయిలు ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలలకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. ఫలితంగా ప్రస్తుతం ఉన్నత విద్యా వ్యవస్థలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నెల కొంది. ప్రభుత్వం నుంచి చెల్లింపులు రాకపోవడంతో కళాశాలలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. అడ్మిషన్లు సమయంలో కాని కాలేజీలతో చదువుతున్నప్పుడు కాని లేదా కోర్సు పూర్తియిన తర్వాత టీ సి తీసే సమయంలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం జీవో 18 మరియు 50 అలాగే ఇతర అనేక జీవో లతో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నవి. అఖిల భారత సాంకేతిక విజ్ఞాన సంస్థ, అలాగే యూజీసీ ఆదేశాలు యున్నవి. సుప్రీంకోర్టు-హైకోర్టు ఉత్తర్వులు ఉన్నవి. ఫీజులు కట్టి సోమత లేని వారి కోసం పేదవారు చదువుకోవాలని ఉద్దేశంతో ఈ స్కీము పెట్టడం జరిగింది. ఈ ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షా సమయంలో హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉన్నత చదువులు ఆపేస్తున్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. కొత్తగా జారి చేసిన GO NO. 07ను ఉపసంహరించుకోవాలి. పాత విధానాన్ని కొనసాగించాలి. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బంచ్ కు అప్పీల్ చేయాలి. పెండింగు ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# శ్రీ కనకదుర్గమ్మ తల్లి జాతరలో వైభవంగా ప్రభ ఊరేగింపు





-ప్రభ ఊరేగింపులో పాల్గొన్న ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్
-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ప్రజాప్రతినిధులు

మిర్యాలగూడ ప్రతినిది //మే 30:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతున్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి జాతర మహోత్సవాలు అంబరాన్ని అంటయి. జాతరలో అత్యంత కీలకమైన, సాంప్రదాయబద్ధమైన ప్రభ ఊరేగింపు కార్యక్రమం అత్యంత కోలాహలంగా నిర్వహించబడింది. ఈ శోభాయాత్రలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, మరియు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ముఖ్య అతిథులుగా పాల్గొని, ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని కొని యాడారు. అడవిదేవులపల్లి కన కదుర్గమ్మ తల్లి భక్తుల కోర్కెలు తీర్చే ఇలవేల్పు అని, ఇంతటి మహత్తరమైన ఉత్సవంలో ప్రజలందరితో కలిసి పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143